22న భాగ్యరెడ్డివర్మ జయంతి ఉత్సవాలు

మాట్లాడుతున్న లీగ్ అధ్యక్షుడు రాహుల్ అమ్‌లోకశాస్త్రి

కాచిగూడ,మే 20: తెలంగాణ దళిత జన వైతాళికుడు, సంఘ సంస్కర్త మాదరి భాగ్యరెడ్డివర్మ 136 జయంతి ఉత్సవాలను ఈ నెల 22 సాయంత్రం ఛాదర్‌ఘాట్‌లోని ఆది హిందూ భవన్‌లో ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు లీగ్ అధ్యక్షుడు రాహుల్ అమ్‌లోకశాస్త్రీ తెలిపారు. సోమవారం ఆయన ప్రధాన కార్యదర్శి ఎం.అజయ్‌గౌతమ్, మేనేజింగ్ ట్రస్టీ బీఎన్ జ్ఞానప్రకాశ్, ఉపాధ్యక్షుడు డి.బాలనర్సయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తామని పేర్కొనడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు.

హోరాహోరీగా జిమ్నాస్టిక్స్ పోటీలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: జీహెచ్ ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా జిమ్నాస్టిక్స్ పోటీలు హోరాహోరీగా సాగాయి. అమీర్‌పేటలోని జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీల్లో యువ జిమ్నాస్ట్‌లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. బాలికల అండర్-10 తుది పోరులో జైనా పసిడి పతకంతో మెరువగా, తవిషా, మెహ్రీన్ వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మిగతా విభాగాల్లో సాన్వి జైన్, నందు, యువన, భవిక్, సోనాక్షి, మనన్ అగర్వాల్, మనాల్ మక్సూర్, ధృవ్, నియావర్మ, శివన్ పతక విజేతలుగా నిలిచారు.

ముప్పు రాకముందే..

- శిథిల భవనాల యజమానులకు నోటీసులు
- వర్షాల నేపథ్యంతో తొలగింపునకు జీహెచ్‌ఎంసీ అధికారుల చర్యలు

ముషీరాబాద్, మే 20: వానాకాలం మొదలయ్యే నాటికి శిథిల భవనాల తొలగింపునకు జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రతి ఏటా జూన్‌లో శిథిల భవనాలపై దృష్టిసారిస్తున్న అధికారులు ఈ సారి ముందస్తుగానే చర్యలు చేపట్టాలని యోచిస్తున్నారు. ఇందులో భాగంగా తొలుత నోటీసులు జారీ చేసి ఆ తరువాత అందులో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు.

వర్షాలకు శిథిల భవనాలు కూలే అవకాశం ఉండటంతో..

వర్షాలు కురిస్తే శిథిల భవనాలు కూలిపోయి ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉండటంతో జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. గతంలో వర్షాలకు పురాతన భవనాలు కూలి పలువురు మృత్యువాత పడిన నేపథ్యంలో అధికారులు ముప్పు రాక ముందే మందస్తు చర్యలు చేపడుతున్నారు. వచ్చే నెల మొదటి వారంలో వర్షాలం మొదలవనున్న నేపథ్యంలో పురాతన భవనాల యజమానులను అప్రమత్తం చేస్తున్నారు.

8 శిథిల భవనాలు గుర్తింపు..

ఇప్పటివరకు 8 శిథిల భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేశారు. గతంలో నోటీసులు ఇచ్చినా ముందుకారాని యజమానులకు మరోమారు నోటీసులు జారీ చేస్తున్నారు. ఇవి కాకుండా బస్తీలు, కాలనీల్లో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది రోజు వారి సర్వే చేస్తున్నారు.

సర్కిల్ పరిధిలో పదుల సంఖ్యలో శిథిల భవనాలు..

సర్కిల్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గంలో పదులు సంఖ్యలో శిథిల భవనాలు ఉన్నాయి. వర్షాలకు భవనాలు తడిసి ముద్దై ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉంది. అటువంటి వాటిని తొలగించడానికి అధికారులు భవన యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నారు.

గతంలో జరిగిన పలు ఘటనల నేపథ్యంలో..

గతంలో సికింద్రాబాద్ సిటీ లైట్ హోటల్, ఇటీవల సీతాఫల్‌మండి ఘటనల నేపథ్యంలో అధికారులు శిథిల భవనాలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. త్వరలోనే మరిన్నింటిని గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయడానికి కసరత్తు చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న బస్తీలో పదుల సంఖ్యలో ఉన్న శిథిలమైన ఇళ్లు, ముషీరాబాద్ చేపల మార్కెట్, రాంనగర్ దాయర మార్కెట్ పరిసరాల్లో మరికొన్ని భవనాలు ప్రమాదకరంగా ఉన్నట్లు తెలిపారు.

శిథిలమైన అడిక్‌మెట్ గ్రంథాలయ భవనం

అలరించిన సినీ సంగీత విభావరి

అచ్యుతను సత్కరిస్తున్న గాయకుడు నీహెచ్ త్రినాథరావు తదితరులు

ముషీరాబాద్, మే 20: జీపీ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురినీ విశేషంగా అలరించింది. సంస్థ నిర్వాహకులు నాగేందర్‌రావు, జి.శ్రీనివాసరావు నిర్వహణలో పలువురు గాయనీగాయకులు ఆలపించిన మధుర గీతాలు రంజింప చేశాయి. ప్రముఖ గాయకుడు నీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా పాల్గొని గాయని అచ్యుతను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రజని, అనిత, శైలజ, గంటి రామకృష్ణ, సుబ్బిరెడ్డి, వెంకటేశ్వరరావు, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ రద్దు

సమావేశంలో మాట్లాడుతున్న భూక్య సంజీవ్‌నాయక్

చిక్కడపల్లి, మే 20 : సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీని రద్దు చేశారు. తర్వలోనే నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ అన్నారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్‌చంద్, రాష్ట్ర ఇన్‌చార్జి మాలోతు సైదానాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్, రౌతు సంఘం అధ్యక్షుడు బానోతు కిషన్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్, గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, వెంకన్న, లకావత్ భాస్కర్, రేఖ్యానాయక్, పరశురామ్‌నాయక్, బాలూనాయక్ మోతీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బాగ్‌అంబర్‌పేటలో మట్టికుప్పలను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి

అంబర్‌పేట, మే 20 : అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పెరుకుపోయిన మట్టికుప్పలను సోమవారం జీహెచ్‌ఎంసీ సిబ్బందితో తొలగింపజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, సంజీవ్, గోవింద్, అర్జున్, శ్రీకాంత్, హరినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

సంపత్ కుమార్

కవాడిగూడ, మే 20: ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన గాంధీనగర్ పరిధిలో సోమవారం జరిగింది. గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ డి. రాజు తెలిపిన వివరాల ప్రకారం.. బన్సీలాల్‌పేట సీసీ నగర్ ఎల్లమ్మ దేవాలయం వద్ద నివాసముండే సంపత్‌కుమార్ (33), ఉమాదేవీ దంపతులకు మణిచంద్, సౌమ్య ఇద్దరు పిల్లలున్నారు. ఈ నెల 18న సాయంత్రం భర్త సంపత్‌కుమార్ తన ఇద్దరు పిల్లలతో ఇంట్లోనే ఉన్నాడు. తాను పనికి వెళ్లి వచ్చేసరికి భర్త సంపత్‌కుమార్ ఇంట్లో కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో భార్య ఉమాదేవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆచూకీ తెలిసిన వారు 8712660140, 8712661248 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కచ్చామోరీల్లో పూడికతీత పనులు చేపట్టాలి : బీఆర్ఎస్

గౌలిగూడలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, మే 20 : రాబోయే వర్షాకాలంలో వర్షపు నీరు సాఫీగా పోయేందుకు కచ్చామోరీల్లో పూడికతీత పనులను చేపట్టాలని, అదే విధంగా శిథిలావస్థకు చేరిన మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేపట్టి పైకప్పులు వేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ అధికారులను కోరారు. ఈ మేరకు గౌలిగూడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ 14- సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి వాటిని కూలగొట్టాలని కోరారు. ప్రజలకు ఏ విధమైన సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో అహ్మద్, మహ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్లోంచి జారిపడిన విద్యార్థినికి తీవ్ర గాయాలు

కాచిగూడ, మే 20: ప్రమాదవశాత్తు రైల్లోంచి జారిపడిన విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బొగ్గులఅడ్డా ప్రాంతానికి చెందిన రమేశ్ కూతురు గువ్వ విజయ(14) 7వ తరగతి చదువుతున్నది. కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం లింగంపల్లికి వెళ్లడానికి కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైల్లో వెళ్తుండగా కుటుంబ సభ్యులందరు ఎక్కారు. తండ్రి రమేశ్ రైలు ఎక్కకపోవడంతో కూతురు విజయ తండ్రి కోసం ఎదురు చూసింది. ఈ క్రమంలో విద్యార్థి ప్రమాదవశాత్తు కిందకి జారిపడింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విజయను మెరుగైన చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

కూచిపూడిలో శిక్షణ

కొండాపూర్, మే 20 : కూచిపూడి నృత్యంలో మెళకువలను నేర్పించేందుకు ప్రముఖ నాట్య గురువులు, శంకరాభరణం ఫేమ్, కళారత్న, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మంజుభార్గవి మాదాపూర్‌లోని శిల్పారామం ఎథినిక్ హాల్‌లో 15 రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు సోమవారం విలేకరులకు తెలిపారు. ఆసక్తి గలవారు 9948078459 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కాసు బ్రహ్మానందరెడ్డి వర్ధంతి

దివంగత మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని గాంధీ భవన్‌లో నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి. కుమార్ రావు, కార్యదర్శి మణిలాల్ షా, ఠాకూర్ కాసు బ్రహ్మానందరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మానదరెడ్డి సేవలను కొనియాడారు. - అబిడ్స్, మే 20

పూడికతీత పనులను నెలాఖరుకల్లా పూర్తి చేస్తాం..

ఖైరతాబాద్ జోన్ ఎస్ఈ సహదేవ్ రత్నాకర్

అబిడ్స్, మే 20 : రాబోయే వర్షాకాలంలో నాలాల గుండా వర్షం నీరు సాఫీగా పోయేందుకు నాలాలలో పూడికతీత పనులను చేపట్టినట్లు జీహెచ్ ఎంసీ ఖైరతాబాద్ జోన్ ఎస్ఈ సహదేవ్ రత్నాకర్ తెలిపారు. ఈ సందర్భంగా బల్కాపూర్ నాలాలో జరుగుతున్న పూడికతీత పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. పూడికతీత పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని ఐదు సర్కిల్‌ల పరిధిలోని నాలాలలో పూడికతీత పనులు శరవేగంగా సాగుతున్నాయని వివరించారు. నాలాలలో చెత్త, ఇతర సామాగ్రిని ప్రజలు వేయరాదని సూచించారు. చెప్పులు, టైర్లు, థర్మాకోల్, బాటిల్స్, చినిగి పోయిన వస్త్రాలు వంటి వాటిని వేయడం వలన వర్షం నీరు సాఫీగా పోవడానికి ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, మే 20 : ఆజామాబాద్ డివిజన్ 11కేవీ వైఎంఏ, బసంత్ కాలనీ, ఫీవర్ ఆసుపత్రి, నల్లకుంట ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం. విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు..

వైఎంసీఎ ఫీడర్ పరిధిలోని నారాయణగూడ బ్లడ్ బ్యాంక్, లింగంపల్లి వాటర్ వర్క్సు, రాఘవేంద్ర స్వామి టెంపుల్, నృపతుంగ కాలేజీ, పోలీసు క్వార్టర్స్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు..

బసంత్ కాలనీ ఫీడర్ పరిధిలోని లింగంపల్లి, బసంత్‌కాలనీ, వైశ్య హాస్టల్, వెంకటరమణ థియేటర్, జైన్‌మందిర్, కాచిగూడ ఎక్స్ రోడ్ పరిసర ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు..

ఫీవర్ ఆసుపత్రి ఫీడర్ పరిధిలోని అంజయ్య క్వార్టర్స్, ఫీవర్ ఆసుపత్రి, తెలంగాణ యువతి మండలి, బర్కత్‌పుర పెట్రోల్ బంక్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

నల్లకుంట ఫీడర్ పరిధిలోని భారత్ ఇన్‌స్టిట్యూట్, విజయా బ్యాంక్, నల్లకుంట, తిలక్ నగర్‌రోడ్, ఫీవర్ ఆసుపత్రి ఎదురు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదు.

ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో..

మెహిదీపట్నం : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని 11కేవీ క్రీసెంట్ హాస్పిటల్ ఫీడర్, చాచానెహ్రూ పార్కు ఫీడర్, జేబాబాగ్ ఫీడర్,11 కేవీ మురాద్‌నగర్ ఫీడర్లలో మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 9 నుంచి 10 గంటల వరకు..

శ్రీరాంనగర్ కాలనీ, మాసాబ్‌ట్యాంక్, పోచమ్మ బస్తీ, ఎంజీనగర్, చాచా నగర్ బస్తీ ప్రాంతాలు

ఉదయం 10 నుంచి 11 గంటల వరకు..

హుమాయూన్‌నగర్, జారా మసీద్, క్యాప్టిల్ హిల్స్, క్రీసెంట్ హాస్పిటల్, ఎన్ఆర్ఐ కాలనీ, కేజీఎన్ హోటల్ ప్రాంతాలు

మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

గాంధీ విగ్రహం, జేబాబాగ్, ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్, మురాద్‌నగర్, ఇమ్లికా ఝూడ్, మిలన్ టాకీస్, మెహిదీపట్నం మెయిన్ రోడ్, మురాద్‌నగర్, చోటీమసీద్, సయ్యద్ అలీ గూడ, ఆలపాటినగర్, కెల్విన్ హోటల్, చిల్లా పీటి, పోస్టాఫీస్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ,మే 20: గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి సోమవారం యాకుత్‌పుర రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు ఆకుపచ్చ రంగు చొక్కా, గోధుమ రంగు ప్యాంట్ ధరించి, 5.5 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఫోన్ 8712568495 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నానల్‌నగర్‌లో పారిశుధ్య పనులు

కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్‌లో సోమవారం జీహెచ్ ఎంసీ సర్కిల్-13 ఏఎంఓహెచ్ డాక్టర్ అనూరాధతో కలిసి జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పర్యటించారు. పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలను జీహెచ్‌ఎంసీ సిబ్బందితో తొలగింపజేశారు. ప్రజలకు పరిశుభ్ర వాతావరణం అందించడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు కృషి చేయాలని కార్పొరేటర్ సూచించారు. - మెహిదీపట్నం, మే 20

సంతోష్‌నగర్ కాలనీలో సివరేజీ పనులు

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం డివిజన్ సంతోష్‌నగర్ కాలనీలో సోమవారం జీహెచ్‌ఎంసీ, జల మండలి అధికారులు నూతనంగా సీవరేజీ పైపులైన్ల నిర్మాణ పనులను చేపట్టారు. ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం నాయకులు సమీఉల్లా చాంద్ ఈ పనులను ప్రారంభించారు. - మెహిదీపట్నం

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి

- ఆర్. కృష్ణయ్య

గుజ్జ కృష్ణను అవార్డుతో సన్మానిస్తున్న ఆర్.కృష్ణయ్య, డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

రవీంద్రభారతి, మే 20 : ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్. కృష్ణయ్య అన్నారు. సోమవారం మంజునాథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా స్ఫూర్తితో గ్లోబల్ ఐకాన్ అవార్డులు-2024, రవీంద్రభారతి ప్రధానమందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో సేవలందించిన వారికి మంజునాథ సంస్థ అవార్డులు ఇచ్చి సత్కరించడం గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలకు రావడం ఆనందంగా ఉందన్నారు. అతిథుల చేతుల మీదుగా వివిధ రంగాలలో సేవలందించిన వారికి గ్లోబల్ ఐకాన్ అవార్డ్సు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, సినీనటుడు పృథ్వీ, కిరణ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, సినీ నటి జగదీశ్వరి, మామిడి భీంరెడ్డి, నిర్వాహకురాలు కే. మంజులగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

22న నరసింహస్వామి జయంతి వేడుకలు

కార్వాన్, మే 20 : శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతిని పురస్కరించుకొని కార్వాన్‌లోని నరసింహస్వామి ఆలయంలో ఈ నెల 22న జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి రంగులు వేసి విద్యుత్ దీపాలంకరణ చేశారు. బుధవారం నరసింహ స్వామి ఆలయంలో అన్నప్రసాద పంపిణీ ఉంటుందని భక్తులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో శ్యామ్ లింగం, శ్రీకాంత్, మణికంఠరావు, వినీత్, గోపి, పవన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ఉస్మానియా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

అబిడ్స్, మే 20 : ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని పలువురు నాయకులు ఉస్మానియా దవాఖానలో సోమవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉస్మానియా దవాఖానలో డాక్టర్‌లు, నర్సులతో కలిసి రోగులకు పండ్లను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీజీ పురుషోత్తం, శ్యాంసింగ్, శంకర్‌సింగ్, శశిరాజ్‌సింగ్, మహావీర్ సింగ్, కిషన్‌లాల్, బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి



మృతిచెందిన బీఆర్ఎస్ అహ్మద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు జకీఉల్లా ఖాన్(ఫైల్)

మెహిదీపట్నం, మే 20 : నాంపల్లి నియోజకవర్గం అహ్మద్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జకీఉల్లా ఖాన్(64)సోమవారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడిగా జీవితాన్ని ప్రారంభించిన జకీఉల్లా ఎంఐఎం కోటలో బీఆర్ఎస్ జెండా ఎగురవేశారు. ఏ ఎన్నికలు జరిగినా అధిష్టానం పిలుపుతో చలాకీగా పనిచేసే జకీఉల్లా మృతి పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి మహమూద్‌అలీ, ఎమ్మెల్సీ ఎంఎస్. ప్రభాకర్, నాంపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా జకీఉల్లా ఇంటికి వెళ్లి నివాళులర్పించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

హాస్యం ఒక గొప్ప వరం..

ప్రసిద్ధ కార్టూనిస్టు సుధామను సన్మానిస్తున్న సత్యవాణి, డాక్టర్ మామిడి హరికృష్ణ

రవీంద్రభారతి, మే 20 : హాసం ఒక గొప్ప వరమని.. నవ్వలేకపోవడం ఒక రోగమని తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హాస్యానందం ఆధ్వర్యంలో తెలుగు కార్టూనిస్టుల దినోత్సవాన్ని సోమవారం రవీంద్రభారతిలోని సమావేశం మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హరికృష్ణ కార్టూనిస్టు కృష్ణకిశోర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. కర్టూనిస్టులు సమాజంలో మార్పులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి తమ కార్టూన్ల ద్వారా చైతన్య తీసుకువస్తారని తెలిపారు. కార్టూన్ ద్వారా మనిషి హాస్యం, నవ్వులు సంభవిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సాహిత్యకారులు సధామ, సంఘ సేవకురాలు సత్యవాణి, బాపు రమణ అకాడమీ కార్యదర్శి విసుబ్బారాజు, సమన్వకర్త హాస్యా నందం, అధ్యక్షుడు రాము పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలు అభినందనీయం

ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందించడం అభినందనీయమని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. సోమవారం దారుస్సలాంలో ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని అసదుద్దీన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు. - మెహిదీపట్నం, మే 20

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట



ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తన కార్యాలయంలో పలు విభాగాల అధికారులతో సోమవారం నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్ సమావేశమయ్యారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. - కార్వాన్, మే 20

IN THE COURT OF HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM II ADDITIONAL METROPOLITINAN MAGISTRATE COURT. MEDCHAL MALAKAJGIRI DISTRICT, AT :: MALAKAJGIRI
I.A.No. 445 of 2023
IN
O.S. No. 917 of 2023
Between:-
Smt.A.Ramadevi ....Petitioner/Plaintiff
And
Sri. Racharala Venu Mohan and another ...Respondents/Defendants
To,
Sri. Racharala Venu Mohan S/o. Late.R.Chandra Shekar, Aged about: 51 years Occ: Business, R/o. H.No. 13-6-433/1, Netaji Nagar, Mehdipatnam, Attapur Ring Road, Hyderabad-500 047. ...Respondent/Defendant No.1
Please take notice/summons that the above I.A and suit is filed by the petitioner/plaintiff for Perpetual Injunction against you and another of the suit schedule plot No. 44, admeasuring 200 Sq. Yds, or 167.2 Sq. Mtrs., situated at